# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 7, నవంబరు, 2014

వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆసరా పథకాన్ని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు శనివారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కొత్తూరులో ప్రారంభిస్తారు. వృద్దులు, వితంతువులకు గతంలో రూ. 200/- ల పెన్షన్ ఇచ్చేవారు, ఇప్పుడు ఆ సొమ్మును రూ. 1000/-కి పెంచారు. వికలాంగుల పెన్షన్ కూడా రూ. 500/- ల నుండి రూ. 1500/-లకు పెంచారు. ఆ పెన్షన్లను అందించేందుకు ఆదాయ పరిమితిని కూడా పెంచారు. అర్హులందరికి పెన్షన్లు అందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా అర్హులెవరైనా పెన్షన్లు పొందకుంటే వారు కూడా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు పరిశీలించి పెన్షన్లు అందిస్తారని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆసరా కార్యక్రమాన్ని శనివారం ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కూడా ఆయా జిల్లాల్లో ప్రారంభిస్తారు. హైదరాబాద్‌లో నాయిని నర్సింహరెడ్డి, మహమూద్ అలీ, రంగారెడ్డిలో మహేందర్‌రెడ్డి, మెదక్‌లో హరీష్‌రావు, కరీంనగర్‌లో ఈటల రాజేందర్, కె.టి.రామారావు, ఖమ్మంలో పద్మారావు, నల్గొండలో జగదీష్ రెడ్డి, నిజామాబాద్‌లో పోచారం శ్రీనివాసరెడ్డి, ఆదిలాబాద్‌లో జోగురామన్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

---

సిపిఆర్ఓ టు సిఎం